ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 28.02.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. "జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్" లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి చెప్పారు.

2. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని మూడు కార్పొరేషన్లకు వర్తించేలా జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో ప్రత్యేక "కోర్ అర్బన్ చట్టం" రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

3. గర్భాశయ క్యాన్సర్ నివారణకు, 14 ఏళ్ల లోపు బాలికల కోసం రూపొందించిన హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ్ ఈరోజు హైదరాబాద్ లో ప్రారంభించారు.

4. 22 A కింద కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో ఎందుకు పెట్టారో ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

--------------------------------

**KISHAN REDDY**

విజ్ఞానం దేశ శక్తి, సమృద్ధికి పునాది అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన విజ్ఞాన్ వైభవ్ 2026 స్పేస్ కన్వెన్షన్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

పాల్గొన్నారు. అంతకుముందు అక్కడ ఏర్పాటు చేసిన ఎక్స్ పో ను కేంద్ర మంత్రి తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడూతూ... సీవీ రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ భారత మేధస్సుకు నిదర్శనమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో "జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్" లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందని తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కేటాయింపులు 2,700 కోట్ల రూపాయిల నుంచి 41,000 కోట్ల రూపాయిలకు పెరిగినట్టు చెప్పారు. బయో ఎకానమీ 140 బిలియన్ డాలర్లకు విస్తరించిందని, 6,000కు పైగా డీప్ టెక్ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని వివరించారు. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ లో మన దేశం 81వ స్థానం నుంచి 38వ స్థానానికి ఎదిగిందని, STEM కోర్సుల్లో 43 శాతం బాలికలు ఉన్నారని వెల్లడించారు. "వికసిత్ భారత్ 2047" లక్ష్య సాధనలో విజ్ఞానం కీలకమని కేంద్ర మంత్రి మంత్రి స్పష్టం చేశారు.

**(BYTE - KISHAN REDDY)**

**MSM**

-----------------------

**సైన్స్ డే**

ఈ రోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్.. 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్'ను ప్రపంచానికి చాటి చెప్పినందుకు గుర్తుగా ఈ సైన్స్ డే నిర్వహిస్తారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, పరిశోధకులకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ శుభాకాంక్షలు తెలిపారు. శాస్త్ర సమాజం చేపడుతున్న నిరంతర పరిశోధనలు, ఆవిష్కరణలు దేశ పురోగతికి మార్గదర్శకంగా నిలుస్తూ... దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేస్తున్నాయని పేర్కొన్నారు. రామన్ గారి స్ఫూర్తిగా యువత, విజ్ఞానం, సృజనాత్మకత, ఆలోచనా శక్తికి పదునుపెట్టి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణల దిశగా అడుగులు వేస్తూ దేశాభివృద్ధికి మార్గదర్శకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

**డెస్క్**

---------------------------

## Revanth Reddy

ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని మూడు కార్పొరేషన్లకు వర్తించేలా జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో ప్రత్యేక “కోర్ అర్బన్ చట్టం” రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ శాఖపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. కోర్ అర్బన్ ప్రాంతంలో అనుమతులు, రుసుములు, అభివృద్ధి పనుల నిర్వహణ అంతా కొత్త చట్టం ప్రకారమే జరగాలని సూచించారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా మున్సిపల్ పరిధిలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం, చెత్త వేయాల్సిన ప్రాంతాల గుర్తింపు, రోడ్ల నిర్మాణంలో నాణ్యత, వీధి దీపాల మానిటరింగ్ కోసం డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హోటళ్లలో సీసీ కెమెరాలతో ఫుడ్ సేఫ్టీ పర్యవేక్షణ, ఎత్తైన భవనాల నేపథ్యంలో ఫైర్ సేఫ్టీ బలోపేతం చేయాలని చెప్పారు. చెరువుల పరిరక్షణ, సుందరీకరణతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో వివిధ శాఖల రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. శాఖల వారీగా సిద్ధం చేసిన 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై దిశా నిర్దేశం చేసి, తుది ఆమోదం ఇవ్వనున్నట్లు సమాచారం.

**DESK**

---------------------------

**ఇంటర్**

రాష్ట్రంలో ఈ ఉదయం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఆంగ్లం పేపర్- II పరీక్షకు ఈరోజు సెట్:-సీ ప్రశ్నాపత్రం ఎంపిక చేశారు.

**డెస్క్**

--------------------

**ఈటల రాజేందర్**

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కూల్చివేసిన చోటే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని బీజేపీ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు. భూదాన్ భూముల్లో ఇళ్ల కూల్చివేతలపై ఖమ్మంలో బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగు నింపాల్సింది పోయి ఇళ్ల కూల్చివేతలకు ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. భూదాన్ భూముల్లో వసతుల కోసం పేదలు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. కోర్టులకు వెళ్లిన తర్వాత కూడా అర్థాంతరంగా ఇళ్లు కూల్చివేయడం అమానుషమని వ్యాఖ్యానించారు.

**పీటీసీ, ఖమ్మం**

----------------------------

## HPV

గర్భాశయ క్యాన్సర్ నివారణే లక్ష్యంగా, 14 ఏళ్ల లోపు బాలికల కోసం రూపొందించిన దేశవ్యాప్త హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు రాజస్థాన్ లోని అజ్మీర్ లో ప్రారంభించారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా సుమారు 1.15 కోట్ల మంది 14 ఏళ్ల బాలికలకు ఈ టీకా వేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కాగా, నేడు రాష్ట్రవ్యాప్తంగా హెచ్‌పీవీ టీకాల పంపిణీ ఆరోగ్యశాఖమంత్రి రాజనర్సింహ ప్రారంభించారు. కింగ్ కోఠి ఆసుపత్రిలో జరిగిన  కార్యక్రమంలో మంత్రి  పాల్గొని  14 ఏళ్లు దాటిన వారికి ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు పంపిణీ చేశారు.  నేటి నుంచి ప్రారంభమైన ఈ ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం రాబోయే మూడు నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందని వెల్లడించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఈ టీకా ఎంతో కీలకమని పేర్కొన్నారు. కాగా, నేటి నుంచి నెల రోజుల పాటు అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఈ టీకాలు అందుబాటులో ఉండనున్నాయి. మొదటి నెల పూర్తయిన తర్వాత, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ హెచ్‌పీవీ టీకాలు అందుబాటులోకి

వస్తుంది. అర్హులైన వారు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**డెస్క్**

-------------------------

**కరీంనగర్**

ఉత్తర తెలంగాణలో రెండవ అతిపెద్ద మార్కెట్‌గా గుర్తింపు పొందిన జమ్మికుంటలో ఈ ఏడాది కొనుగోళ్లు తగ్గినట్లు మార్కెట్ యార్డ్ సెక్రటరీ ఎన్. రాజ తెలిపారు.మా ఆకాశవాణి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ...

**ఎస్. రాజ (సెక్రటరీ, పత్తి మార్కెట్, జమ్మికుంట) బైట్**

**పీటీసీ – కరీంనగర్**

-------------------------

**నిర్మల్**

నిర్మల్ జిల్లాలో చెరువులను పరిరక్షించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. నిన్న సాయంత్రం నిర్వహించిన నిర్మల్ జిల్లా లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చెరువు గట్లను పటిష్టంగా తీర్చిదిద్దాలని సూచించారు.

**పీటీసీ, నిర్మల్**

-------------------------

**జనగామ**

22 ఏ కింద కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో ఎందుకు పెట్టారో ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. జనగామలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన భూభారతి పథకంపై తీవ్ర ఆరోపణలు చేశారు. 35 మండలాల్లో రిజిస్ట్రేషన్‌ల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సిట్ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని కోరారు. ప్రభుత్వ పెద్దల పాత్రపై అనుమానం వ్యక్తం చేశారు.

**పీటీసీ - జనగాం**

-------------------------

**పీఎం శ్రీ-సిరిసిల్లా**

పీఎంశ్రీ పథకం కింద రాజన్న సిరిసిల్లా జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలను పీఎంశ్రీ నోడల్ అధికారి ప్రవీర్ కుమార్ నిన్న సాయంత్రం పరిశీలించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని మోడల్ స్కూల్, పద్మనగర్‌లోని కేంద్రీయ విద్యాలయంలో అమలు చేస్తున్న పీఎంశ్రీ కార్యక్రమాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీఎంశ్రీ కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

**పీటీసీ, సిరిసిల్ల**

----------------------

**NALGONDA**

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. మనుషులు, పశువులకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నీటి వనరుల క్లోరినేషన్, పాడైన బోర్ల మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.

**పీటీసీ, నల్గొండ**

-------------------------

**వివేక్ వెంకటస్వామి...**

చెన్నూరు నియోజకవర్గం లో 6 నెలల్లో ఇంటింటికీ నీరందిస్తామనీ రాష్ట్ర కార్మిక, గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి లో పర్యటించిన సందర్భంగా మంత్రి మా ఆకాశావాణితో ప్రతినిధి మాట్లాడుతూ...

**సౌండ్ బైట్...మంత్రి వివేక్ వెంకటస్వామి**

**పీటీసీ – మంచిర్యాల**

-----------------------------

**ఆసిఫాబాద్**

కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం కృషి సంచాయి యోజన ద్వారా జిల్లాలోని ఆసిఫాబాద్, లింగాపూర్, సిర్పూర్(యు) మండలాల్లోని రైతులకు యాంత్రికరణ పరికరాలను అందజేస్తున్నట్లు ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

**బైట్ - వ్యవసాయ అధికారి వెంకట్**

**పీటీసీ - ఆసిఫాబాద్**

----------------------------

**WEATHER UPDATE**

రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రేపటి నుంచి ఎండల తీవ్రత పెరుగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**PN**

--------------------------

**యాదగిరి గుట్ట**

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఇవాళ ముగియనున్నాయి. ఉదయం లక్ష్మీ నరసింహుడికి అష్టోత్తర శత ఘటాభిషేకం ఘనంగా నిర్వహించారు.

**పీటీసీ, యాదాద్రి**

--------------------------